ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disrtiets
సంపుటి - 01 సంచిక -284 పేజీలు - 08 వెల - 06/- గురువారం 16 జనవరి 2025

## ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు
# దేశద్రోహమే : రాహుల్ గాంధీ



అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన రోజునే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్న మోహన్ భగవత్

దేశ ప్రజలను అవమానించారన్న రాహుల్ గాంధీ

ఇలాంటి పిచ్చి మాటలు కట్టిపెట్టాలని హితవు

2లో



# నౌకాదళం మరింత బలోపేతం

### యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి

ముంబైలో భారత నావికాదళ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని

దేశ చరిత్రలో ఇదేప్రథమమని వెల్లడి..

నేవీ సిబ్బందికి అభినందనలు

2లో

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు.



# అక్రమార్కులకు అరదండాలుతప్పవు

- ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది జైలుకు
- రెడ్‌బుక్ తనపని తాను చేసుకుంటోంది
- చంద్రగిరి ముఖ్య నేతలతో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు



తిరుపతి, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
రెడ్‌బుక్ మేరకు అక్రమార్కులపై చర్యలు తప్పవని పండుగ వేళ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలా మంది త్వరలోనే జైలుకు వెళ్తారని నారా లోకేష్ సంచలన కామెంటగ్స్ చేశారు. ఇందులో ఎలాంటి డౌట్ లేదని ఉద్ఘాటించారు మంత్రి. రెడ్ బుక్‌ను మర్చిపోలేదని, తన పని చేసుకుపోతోందని వ్యాఖ్యానించారు. బుధవారం నాడు చంద్రగిరి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్.. త్వరలోనే బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మిస్తా మన్నారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫీడ్ బ్యాక్ తీసుకుని కష్టపడిన వారికి గుర్తింపునిస్తామన్నారు.
మిగతాది 2లో...

# ఎపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

- ఇందిరాభవన్‌లో వైఎస్ పాదయాత్ర ఫోటోలు
- ఎంతగానో ఆకట్టుకున్నాయని షర్మిల పోస్ట్

న్యూఢిల్లీ, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మిగతాది 2లో...



# ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించండి

### ఏపీతో నీటి కేటాయింపులకు సంబంధించి రేవంత్ రెడ్డి ఆదేశాలు!

నీటి పారుదల శాఖపై సీఎం సమీక్ష

వివిధ ప్రాజెక్టులపై అభ్యంతరాలు చెబుతూ చంద్రబాబు సహా పలువురికి లేఖలు రాయాలని సూచన

పోలవరం వల్ల భద్రాచలం ముంపునకు గురయ్యే అవకాశంపై అధ్యయనం చేయించినట్లు వెల్లడి

జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రానికి నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఈరోజు నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మిగతాది 2లో...





2లో

## తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిలుగా ఆరుగురి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం

తెలంగాణకు నలుగురి పేర్లు సిఫార్సు

ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లు సిఫార్సు

జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో సిఫార్సు

## స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు
# సుప్రీంలో ఊరట

- స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ పై ఉన్న చంద్రబాబు
- ఆ బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం పిటిషన్
- పిటిషన్ ను కొట్టేసిన జస్టిస్ బేలా ఎం త్రివేది బెంచ్



న్యూఢిల్లీ, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో తాము కల్పించుకోలేమని పేర్కొంది. అయితే, అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని సీఎం చంద్రబాబు తరఫు లాయర్ కు సూచించింది. ఈమేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ బుధవారం తీర్పు వెలువరించింది. వైసీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నేతమిగతాది 2లో...

## ఈడీ ఎదుట విచారణకు హాజరుకానున్న కేటీఆర్

ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో ఆరోపణలు

ఈ నెల 7న నోటీసులు జారీ చేసిన ఈడీ

ఉదయం గం.10.30కు ఈడీ కార్యాలయానికి చేరుకోనున్న కేటీఆర్




న్యూఢిల్లీ, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌కు హైకోర్టులో, ఈరోజు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ క్రమంలో ఆయన ఈడీ మిగతాది 2లో...

# అక్రమార్కులకు అరదండాలుతప్పవు

(మొదటి పేజి తరువాయి)
ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తామన్నారు. పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తానని లోకేష్ చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి లోకేష్.. ఇలా తన చుట్టూ తిరగడం వల్ల పదవులు రావని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయన్నారు. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. టర్మ్ లిమిట్స్ ఉండాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను 3వసారి కొనసాగుతున్నానని లోకేష్ గుర్తు చేశారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలని.. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుందన్నారు. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చామని లోకేష్ తెలిపారు. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుంటామన్నారు. 994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి అని.. ఈ సారి మాత్రం భారీ మెజారిటీతో గెలిచామని పార్టీ శ్రేణులను అభినందించారు మంత్రి లోకేష్. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను





విజయవంతం చేశారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేని విధంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. భారీ మెజారిటీతో గెలిచాం కదా అని తప్పులు చేయొద్దని పార్టీ కేడర్‌కు లోకేష్ హితవు చెప్పారు. 'మనమంతా ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.'యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పు చేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపెట్టొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్ట్రాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేస్తాం. ఎంఎంసిలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం. పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం.' అని పార్టీ శ్రేణులకు మంత్రి లోకేష్ చెప్పారు.

# నౌకాదళం మరింత బలోపేతం

ముంబయి,జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం



ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహమే

**మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి**

**రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా**

**కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు**




న్యూఢిల్లీ, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెవిస్ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని, దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాళ్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

# ఏపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

(మొదటి పేజి తరువాయి)
బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించు కున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. ఈ వేడుకలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఏపీకి చెందిన పలువురు నేతలు సైతం హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి సుమారు 400 మంది ఆహ్వానితులు వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, ఆరు అంతస్తులో ఆధునిక సౌకర్యాలతో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని నిర్మించారు.

# స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

(మొదటి పేజి తరువాయి)
చంద్రబాబుపై స్కిల్ డెవలప్ మెంట్ కేసు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో జైలుకు వెళ్లిన చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తాజాగా బుధవారం విచారించింది. ఈ కేసులో చార్జిషీట్ కూడా దాఖలైన నేపథ్యంలో బెయిల్ రద్దు పిటిషన్ ను పరిశీలించలేమని పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిలుగా ఆరుగురి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం

(మొదటి పేజి తరువాయి)
ఉభయ తెలుగు రాష్ట్రాలకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సిఫార్సు చేసింది.తెలంగాణ హైకోర్టుకు జస్టిస్ వై.రేణుక, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ తిరుమలదేవి, జస్టిస్ మధుసూదన్ రావు పేర్లను సిఫార్సు చేసింది. ఏపీ హైకోర్టుకు జస్టిస్ హరిహరినాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు పేర్లను సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సుజోయ్ పాల్‌ను నియమిస్తూ మంగళవారం రాష్ట్రపతి ఉత్తర్వులు ఇచ్చారు.

## రాజ్యాంగంపై ప్రమాణం చేసి..ఇలాంటి వ్యాఖ్యలా

### రాహుల్ వ్యాఖ్యలై మండిపడ్డ బిజెపి నేతల ఆగ్రహం

న్యూఢిల్లీ, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్): ప్రతిపక్షం భాజపాతో మాత్రమే కాదు.. దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతున్న రాహుల్ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన విపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఆరెస్సెస్ వంటి మా భావజాలం వేల సంవత్సరాల నాటిది. భాజపా, ఆరెస్సెస్ దేశంలోని ప్రతి సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. మేము ఇప్పుడు భాజపా, ఆరెస్సెస్‌తోపాటు భారత దేశంపై కూడా పోరాడుతున్నాం' అని వ్యాఖ్యానించారు. రాహుల్ ప్రసంగంపై భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ ఇక దాపరికం లేదు.. కాంగ్రెస్ చేదు నిజం బయటపడిందని అన్నారు. దేశానికి తెలిసిన విషయాన్ని చెప్పినందుకు రాహుల్‌ను అభినందిస్తున్నానని వ్యాఖ్యానించారు. 'రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా మండి పడ్డారు.

# ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించండి

(మొదటి పేజి తరువాయి)
. నీటి కేటాయింపులపై కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలన్నారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలుపుతూ ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర జల్ శక్తి శాఖ, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీకి లేఖలు రాయాలని ఆదేశించారు. ఏ నది పైన అయినా ప్రాజెక్టును నిర్మించాలంటే పొరుగు రాష్ట్రం అనుమతి తీసుకోవాలని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మనకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ముంపునకు గురయ్యే అవకాశంపై ఐఐటీ విద్యార్థులతో అధ్యయనం చేయించినట్లు చెప్పారు. అలాగే, తెలంగాణకు సంబంధించి పలు ప్రాజెక్టులకు అనుమతులు సాధించే దిశగా పనులు వేగవంతం చేయాలన్నారు.

## ఈడీ ఎదుట విచారణకుహాజరుకానున్న కేటీఆర్

(మొదటి పేజి తరువాయి)
విచారణకు హాజరు కావడం ఆసక్తికరంగా మారింది. ఈ కేసులో కేటీఆర్ ఇప్పటికే ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ కేసులో నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్లు బదిలీ చేశారని కేటీఆర్‌పై ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో ఈ నెల 7న ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. దీంతో ఆయన రేపు ఉదయం ఈడీ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల తన నివాసం నుంచి కేటీఆర్ ఈడీ కార్యాలయానికి బయలుదేరుతారు. ఉదయం గం.10.30లకు ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న ఈడీ కార్యాలయానికి చేరుకుంటారు.

# ప్రజాధనంతో సైకిల్ ట్రాక్‌లా

## పిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,జనవరి15(ఆర్ఎన్ఎ):
ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బుతో దేశం అంతా సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని పిటిషన్ వేసిన వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖజానా నుంచి వచ్చే డబ్బును పేదలకు ఇళ్లు, ఆరోగ్యం, విద్యా మొదలైన సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలా లేక దేశంలో సైకిల్ ట్రాక్‌లు వేయడానికి ఉపయోగించాలా అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. అనేక నగరాల్లో పేద ప్రజలు సరైన నివాసాలు లేక మురికి వాడల్లో నివసిస్తున్నారని.. వారికి సరైన ఆరోగ్య, విద్యా సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేసింది. దేశ ప్రజల సమస్యలు వదిలేసి సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మీ ఆలోచన చాలా గొప్పదని చురకలు అంటించింది. పిటిషనర్ తరపున న్యాయవాది మాట్లాడుతూ ఎంపిక చేసిన నగరాలు, పట్టణాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించే అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్కీమ్‌ను ప్రస్తావించారు. దీని కింద అనేక రాష్ట్రాల్లో సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. చలి కాలంలో విపరీతమైన మంచు, వాయుకాలుష్యం వల్ల దేశ రాజధానిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని..సైకిల్ ట్రాక్‌లు నిర్మించడం వల్ల వాటిని కొంత మేరకు నివారించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిటిషనర్ కోరిన విధంగా ప్రభుత్వాలు చేస్తాయని అనుకోవడం అతడి పగటి కలే అవుతుందని పేర్కొంటూ.. న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# మరింత కనిష్టస్థాయికి రూపాయి మారకం

## డాలర్‌తో రూపాయి విలువ 86.70 స్థాయికి చేరిక

న్యూఢిల్లీ,జనవరి15(ఆర్ఎన్ఎ):
డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ భారీగా పడిపోయింది. మంగళవారం నాడు రూపాయి ఏకంగా 66 పైసలు క్షీణించింది. గత రెండేళ్లలో ఇంత స్థాయిలో రూపాయి విలువ పడిపోవడం ఇదే మొదటిసారి. అంతేకాకుండా, గతంలో 2023 ఫిబ్రవరి 6న రూపాయి 68 పైసలు తగ్గింది. ఇప్పుడు మళ్లీ ఆ స్థాయిలో క్షీణించి ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి విలువ 86.70 స్థాయికి చేరింది. ఇది రూపాయి చరిత్రలో అతి కనిష్ఠ స్థాయిగా నిలిచింది. భారతీయ కరెన్సీ గత కొన్ని రోజులుగా డాలర్ ముందు నిలదొక్కుకోలేకపోతోంది. అమెరికా మార్కెట్‌లో ఉద్యోగ వృద్ధి అంచనాలకు మించి నమోదవడంతో డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఫారెక్స్ మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం, ఎగుమతుల కంటే దిగుమతులే అధికంగా ఉండటం,



అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు రూపాయి పతనానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయని చెబుతున్నారు.ంబెనీ ఖీ।జీట: ఐజూతి ఆ।ల: ఏంటి భయ్యా.. ఆయనను కపిల్ దేవ్ అంత మాట అనేశాడురూపాయి పతనం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది. దిగుమతుల ఖర్చులు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇది సామాన్య ప్రజలకు నష్టాన్ని కలిగించే పరిస్థితి. మరోవైపు రూపాయి పతనంపై రాజకీయ ప్రకంపనలు కూడా రేగాయి. అధికార బీజేపీ మాత్రం రూపాయిని ప్రపంచవ్యాప్తంగా అత్యంత స్థిరమైన కరెన్సీల్లో ఒకటిగా చెబుతుండగా.. విపక్ష కాంగ్రెస్ దీనిపై విమర్శలు గుప్పిస్తోంది. దేశ ఆర్థిక పరిస్థితిని బీజేపీ పూర్తిగా విస్మరించిందని, రూపాయి విలువ మసిబూసి మారేడుకాయలా మారుతోంది అంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు.ఇకపోతే, ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువను నిలబెట్టేందుకు ప్రభుత్వ విధానాలలో మార్పులు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఎగుమతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడం, దిగుమతులపై నియంత్రణలు విధించడం వంటి చర్యలు రూపాయి విలువను కొంతవరకు స్థిరంగా ఉంచవచ్చు.

# సచివాలయ ఉద్యోగులు ఉద్యమ బాట ?

జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
ఏపీలో వైసీపీ హయాంలో రెండు కీలక వ్యవస్థలను ఎర్పాటు చేసింది. అవి జగన్ మానస పుత్రికలుగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ రెండు వ్యవస్థల మీద వైసీపీ ముద్ర బలంగా ఉంది. ఎంతలా అంటే చెరిగివేయలేనంతగా. ఆ రెండే వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ ఉద్యోగుల వ్యవస్థ. ఇద్నులో ఒకటి టెంపరీ బేసిస్ లో నియమితులైన వాలంటీర్ల వ్యవస్థ. వీరు రెండు లక్షల యాభై వేల మందికి పైగా నాడు రిక్రూట్ అయ్యారు. గౌరవ వేతనం అయిదు వేలుగా చెల్లిస్తూ 2019 ఆగస్టు 15 నుంచి వీరిని విధులలోకి తీసుకున్నారు. అయితే వీరికి పది వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని కూటమి పెద్దలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల నోట్లో మట్టి కొట్టారు అన్న విమర్శలు వచ్చాయి. ఆరేడు నెలలుగా వారంతా రోడ్ల మీదకు వచ్చి తమకు విధులలోకి తిరిగి తీసుకోమని కోరారు. అయినా వారి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు సరికదా వైసీపీ వారిని రెన్యూల్ చేయలేదని వారు ప్రభుత్వ విధులలో లేరని తోసిపుచ్చింది. అలా వాలంటీర్ల వ్యవస్థ పూర్తిగా పోయినట్లు అయింది. ఇపుడు చూస్తే రేషనలైజేషన్ ప్రక్రియ పేరుతో గ్రామ




వార్డు సచివాలయ వ్యవస్థలో కీలక మార్పులు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇపుడున్న రూపాలలో వారు ఉండేది లేకుండా సమూలంగా మార్పులు తెస్తారు అని అంటున్నారు. ఈ రేషనలైజేషన్ ప్రక్రియతో ఉద్యోగుల సంఖ్య కుదింపు ఉంటుందని ప్రచారం సాగుతోంది. ప్రతీ రెండు వేల అయిదు వందలమందికి ఒక సచివాలయమని అది కూడా ఆరుగురు మాత్రమే సిబ్బంది అని చెప్పడంతో సచివాలయ ఉద్యోగులు అంతా ఆందోళన చెందుతున్నారు తన జీవితాలు ఏమి అవుతాయో అన్న కలవరం వారితో ఉంది. ఇప్పటికే తాము ఎంతో పెద్ద చదువులు చదివి జగన్ ప్రభుత్వం నాడు సర్కార్ ఉద్యోగాలు అంటే ఆశతో చేరామని వారు అంటున్నారు. అయితే ఎదుగూ బొదుగూ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు అవునో కాదో తెలియకుండా తమను త్రిశంకు స్వర్గంలో ఉంచారని వారు వాపోతున్నారు. ఈ కారణంగానే సచివాలయ ఉద్యోగులలో అత్యధిక శాతం ఆనాడు వైసీపీని వ్యతిరేకించి కూటమిని గెలిపించారు అన్న ప్రచారం ఉంది. అయితే ఇపుడు కూటమి ప్రభుత్వం రేషనలైజేషన్ ప్రక్రియ పేరుతో ఏమి చేస్తుందో అన్నదే వారికి కంగారుగా ఉంది. తమ ఉద్యోగాల విషయంలో కానీ సచివాలయ వ్యవస్థలో చేపట్టే ఏ రకమైన మార్పుల విషయంలో కానీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి కీలక చర్యలు తీసుకుంటే బాగుంటుందని అంటున్నారు. అంతే కాకుండా తమలో ఉన్నత చదువుకుని సీనియారిటీ ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం మీద లక్షా ముప్పయి వేల మంది దాకా ఉన్న సచివాలయ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఒక ఐక్య కార్యాచరణని సైతం వారు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వం కనుక ఏకపక్షంగా రేషనలైజేషన్ ప్రక్రియని చేస్తే ఉద్యమించాలని కూడా నిర్ణయించారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం**
**ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు**
**భారత్ తరపున విదేశాంగా మంత్రి జైశంకర్ హాజరు**
**టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం**

వాషింగ్టన్, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైడెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా



47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరపున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

# అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు!

**ఖలిస్థానీ సానుభూతిపరులు దాడి చేసే అవకాశముందని నిఘా వర్గాల సమాచారం**
**అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలిస్తున్న ఢిల్లీ పోలీసులు**
**దేవుడిపై ఉన్న విశ్వాసమే తనను కాపాడుతుందన్న కేజ్రీవాల్**

న్యూఢిల్లీ, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. పాక్ ఐఎస్ఐ మద్దతుతో ఖలిస్థానీ సానుభూతిపరులు ఆయనపై దాడి చేసేందుకు కుట్ర పన్నారని ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను సమీక్షించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు ఉందని వస్తున్న వార్తలపై కేజ్రీవాల్ స్పందించారు. దేవుడిపై తనకు



ఉన్న విశ్వాసమే తన ప్రాణాలను కాపాడుతుందన్నారు.

# రాజధాని ప్రాంత రైతుల సంక్రాంతి సంబరాలు

గుంటూరుజనవరి 15 (రిపబ్లిక్ న్యూస్): రాజధాని ప్రాంత అసైన్డ్ రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూసిన అసైన్డ్ రైతులకు కౌలు సొమ్ము చేతికి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బుధవారం రాయపూడిలో అమరావతి దళిత బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య, మరికొందరు అసైన్డ్ రైతులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వం కౌలు చెల్లించి దళిత, ఇతర పేద వర్గాలకు చెందిన అసైన్డ్ రైతుల కుటుంబాలలో పండుగ తెచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. తుళ్లూరులోని టిడిపి కార్యాలయంలోనూ సిఎం, డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచుకున్నారు. అమరావతి రైతు జెఎసి నాయకులు కాటా అప్పారావు, రైతులు, మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

--------

# సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

## ఘనంగా స్వాగతంపలికిన ప్రవాస భారతీయులు



హైదరాబాద్, జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్)::సౌదీ అరేబియాలో భారతీయులు అందులో తెలుగు ప్రవాసీయులు కేవలం ఉపాధికి మాత్రమే పరిమితం కాకుండ వాణిజ్య, పరిశ్రమ రంగాలలో కూడా ఎదుగుతుండడం ఎంతో సంతోషం అని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. కుటుంబ సమేతంగా న్యూఢిల్లీలో సంక్రాంతి పండుగ జరుపుకోంటున్న తనను.. ప్రధాని నరేంద్ర మోదీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్ తో కలిసి తన ఇంటికు వచ్చి పండుగ జరుపుకోన్న తర్వాత భారత-సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ముఖ్యమని చెప్పారని అన్నారు. రియాధ్ లో ప్రవాసీయులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పండుగ మధ్యలో తాను సౌదీకి రావాల్సి వచ్చిందన్నారు. అయితే, మిగిలిన సంక్రాంతిని తోటి తెలుగు వారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంక్రాంతి మధ్యలో సౌదీ అరేబియా వెళ్లారు. ఖనిజ భవిష్యత్తుపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా లోని తెలుగు ప్రవాసీ సమాజం కిషన్ రెడ్డికి నీరాజనం పలికింది. సౌదీలోని ప్రముఖ తెలుగు ప్రవాసీ సంఘం సాటా సెంట్రల్ ప్రతినిధులు రంజీత్, ముజ్జమ్మిల్, సుచరిత, ఆనందరాజు, పోకూరి ఆనంద్, శివారెడ్డి, సత్తిబాబులతో పాటు తెలుగు కళా క్షేత్రం అధ్యక్షులు రేవల్ అంథోని, విజయ చౌదరి, తెలుగు అసోసియెషన్ ఆఫ్ సౌదీ అరేబియా (తాసా) అధ్యక్షుడు స్వర్ణ తిరుపతి స్వామి, ఉర్దూ టోస్ట్ మాస్టార్స్ ప్రతినిధులు మోబీన్, వాసీఫ్ హైదరాబాద్ నగరానికి చెందిన ప్రవాసీ ప్రముఖులు సుల్తాన్ మజ్హారోద్దీన్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

20 నిమిషాల పాటు ప్రసంగించి మంత్రి వెళ్ళిపోతారని నిర్వహకులు ప్రకటించినా తెలుగు వారి అప్యాయతతో రెండు గంటల పాటు కిషన్ రెడ్డి అందరితో కలిసి మెలిసి గడిపారు. తొలిసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక కేంద్ర మంత్రి సౌదీకు వచ్చి ఆత్మీయంగా గడపడం అనందం కల్గించిందని అనేక మంది తెలుగు ప్రవాసీయులు ఈ సందర్భంగా పెర్కోన్నారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ ఎంబసీ సౌజన్యంతో రియాధ్ లోని హైదరాబాద్ నగరానికి చెందిన వ్యాపారవేత్త మోహమ్మద్ నయీమోద్దీన్ నిర్వహించారు.

# తిరుమలలో విషాద ఘటన

## మూడో అంతస్థుపై నుంచి పడి బాలుడు మృతి

తిరుపతి జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్): శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో మరో ఘోరం జరిగింది. తిరుమల ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న యాత్రికుల వసతిగృహ సముదాయం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తూ పడి మూడేళ్ల బాలుడు మృతిచెందాడు. కడప చిన్నచౌక్ ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు , కృష్ణవేణి దంపతులు తమ ఇద్దరు కుమారులతో కలిసి శ్రీవారి దర్శనార్థం జనవరి 13న తిరుపతికి చేరుకున్నారు. ఈనెల 14న స్వామివారి దర్శనానికి సంబంధించిన టోకెన్లను తిరుపతిలో ఈనెల 16వ తేదీకి కేటాయించారు. ఇవాళ(బుధవారం) ఉదయం తిరుమల చేరుకున్న ఆ కుటుంబం.. పద్మనాభ నిలయంలో లాకర్ పొందారు. అనంతరం వరాహస్వామిని దర్శించుకుని తిరిగి మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పద్మనాభ నిలయానికి చేరుకున్నారు. అయితే సాయంత్రం 5 గంటలకు అన్నతో కలిసి సరదాగా ఆడుకుంటున్న చిన్నారి సాత్విక్ శ్రీనివాసరాజు ప్రమాదవశాత్తూ రెండో అంతస్తు పైనుంచి పడిపోయాడు. అంత ఎత్తు నుంచి పడడంతో బాలుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో తల్లిదండ్రులు గాయపడిన కుమారుడిని హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స చేస్తుండగానే చిన్నారి సాత్విక్ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో శ్రీనివాస్, కృష్ణవేణి దంపతులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు ఇక తిరిగి రాడని తెలిసి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, జనవరి 8న రాత్రి జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రాణం పోవడంతో తిరుమల ప్రాంతంలో విషాద ఛాయలు

# 43 సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు

## -పి.నిర్మల శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్







**కర్నూలు ప్రతినిధి జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):** ఇందిరా గాంధీ నగర్ లో 43 సంవత్సరాల నుండి ఘనంగా కుల మతాలకు అతీతంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని అభినందనీయమని పి నిర్మల ల శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ తెలిపారు. డివైఎఫ్ఐ ఐద్వా ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వార్డు లో పాటల పోటీలు, డాన్స్ పోటీలు ముగ్గుల పోటీలు డివైఎఫ్ఐ జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి నిర్మల శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్, పిఎస్ రాధాకృష్ణ సిఐటియు జిల్లా అధ్యక్షులు, టి రాముడు మాజీ కార్పొరేటర్ నగేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వందలాదిమంది ఆటల పోటీలు ముగ్గుల పోటీలు డాన్స్ పోటీలు మ్యూజికల్ చైర్స్ పోటీలలో పాల్గొని చాలా ఉత్సాహంగా సంతోషంగా కలిసిమెలిసి సంక్రాత్రి సంబరాలు చేసుకోవడం ఒక మంచి సాంప్రదాయమని అన్నారు. అందరము సంతోషంగా ఉండాలి అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు అనేక అంశాలను ముందుకు తీసుకు వస్తుందని అందరూ జాగ్రత్తగా ఉండి మతసామరస్యాన్ని పాటించాలని సూచించారు. భారీగా నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం, కరెంటు బిల్లుల చార్జీలు పెరగడం వలన పేదలు మద్దతు తరగతి వర్గాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదలను కట్టబెట్టి పేద మధ్యతరగతి వర్గాలపై భారీగా భారాలు వేయడమే అని ఆరోపించారు. గుజరాత్ నుండి దేశంలోకి ఆదాని ఓడరేవు ద్వారా వారిగా డ్రగ్స్ వస్తున్నాయి డ్రగ్స్ తీసుకొని పిల్లలు యువత చెడిపోతున్నారు, అశ్లీల సినిమాలు మహిళలను కించపరిచే సీరియల్లు స్మార్ట్ మొబైల్ లో దొరుకుతున్న న్యూడ్ వీడియోలు ఫోటోల వల్ల మహిళల పైన అత్యాచారాలు గ్యాంగ్ రేప్ లు మానసిక హింస పెరిగిందని వాటిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాందే అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా ట్రూ అప్ చార్జీలు రద్దు చేస్తామని, సర్ చార్జీలు వేయమని స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని చెప్పి అవినీతితో చేసుకున్న సోలార్ ఒప్పందాన్ని కూడా కొనసాగించడం ప్రజలపై విద్యుత్ బారాలు వేయడం ద్వారా 20 కోట్ల భారం ప్రజలపై పడిందని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన మహిళలకు 1500, 45 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, కాళీ పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్ వాలంటీర్లకు పదివేల జీతం ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పిల్లలందరికీ 15000 వేస్తామనడంతో ప్రవేట్ పాఠశాలల్లో చదివించుకున్నారు. ప్రభుత్వం చావు కబురు చల్లగా చెప్పినట్టు జూన్ నాటికి వేస్తామని చెప్పితే ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన తల్లికి వందనం డబ్బులు ఎవడు కట్టాలని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సంక్రాత్రి పండుగలో ఐక్యంగా ఎలా సంబరాలు చేసుకున్నామో ఇదే ఐక్యతతో మతోన్మాదాన్ని ఓడించడానికి, మనకిచ్చిన హామీలు అమలు చేయించుకోవడానికి ప్రభుత్వంపై పోరాడదాం అని పిలుపునిచ్చారు. ఆటల పోటీలకు సహకరించిన దాతలకు, నిర్వాహకులను వారు అభినందించారు. బహుమతులను ఈ కార్యక్రమంలో రాయల్ డెంటల్ క్లినిక్ డాక్టర్ సాయిఫంకజ్ ,మేఘన స్కూల్ కరస్పాండెంట్ జీవనజ్యోతి, పొదుపు సంఘం నాయకులు కిరణ్ మయి, అడ్వకేట్స్ ఏ.శ్రీనివాసులు, యు.విజయ్ కుమార్ .కెవిపిఎస్ నగర కార్యదర్శి యం.భాస్కర్, నాయకులు యస్.రోశయ్య ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి.నోమేశ్వరి.లోకేష్, డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విక్రమ్, నాయకులు ఇబ్రహీం , ఐద్వా నాయకులు యం.కుమారి, సావిత్రి .శిరీష.జాన్సి,జమున, డివైఎఫ్ఐ నాయకులు దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర వాళ్ళు తెలంగాణలో వలసలు

## కొత్తూరు సత్యం ఆవేదన



**కర్నూలు ప్రతినిధి జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):** కారణంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన లక్షలాదిమంది తెలంగాణలో ఉపాధి ,ఉద్యోగాలు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడిందని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. .బుధవారం మధ్యాహ్నం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలుపుతూ విభజన హామీలను నెరవేర్చడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఆంధ్ర ప్రాంతానికి రావాల్సిన వాటా తెలంగాణ నుంచి రాకపోవడం పై ఎవరు నోరు మెదపడం లేదన్నారు . సంక్రాంతి కారణంగా సుమారు 5 లక్షల మంది హైదరాబాదు నుండి ఆంధ్ర ప్రాంతానికి వెళ్లారని ప్రచారం చోటు చేసుకోవడం చూస్తే ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాళ్ల తెలంగాణలో వలసలకు వెళ్తున్నారా అనుమానాల వ్యక్తిమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచన చేసి ప్రాంతాలవారీగా అభివృద్ధి చేస్తే ఎక్కడి వారు అక్కడ జీవనం సాగిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. సంక్రాంతి పండుగ కారణంగా హైదరాబాద్ నగరం తో పాటు మిగతా తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఆంధ్ర ప్రాంతం వారు లేకపోవడంతో బోసిపోతున్నాయని అభిప్రాయం కూడా ఉందన్నారు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. తెలంగాణలో వలసలకు వెళ్తుంటే తెలంగాణ ప్రాంతం వాళ్లు ఇతర ప్రాంతాలకు వలసలకు పోతున్నారని ఇది విడ్డూరం కాదా అని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాంతం బంగారు సిరులు పండించే ప్రాంతంగా మారుస్తామని రతనాలసీమగా మారుస్తామని మాటల్లో తప్ప చేతుల్లో లేదన్నారు. ఇకనైనా పాలకులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఆంధ్ర ప్రాంతంలో కోడిపందాలు, పేకాట, జూదము బహిరంగంగా జరుగుతున్న పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయాలని ఆయన ప్రశ్నించారు. కోడిపందాలు, ఎడ్ల పందాలు ఆడకూడదని చట్టం చెబుతున్న జంతు సంక్షేమ అధికారులు ఏం చేస్తున్నారని కూడా ఆయన ప్రశ్నించారు . కోట్లాది రూపాయలు చేతులు మారాయని, కోడిపందాల పేరుతో జరిగిన దందా.. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆయన ప్రశ్నించారు.

# డాకు మహారాజు విజయోత్స కార్యక్రమం





**కర్నూలు ప్రతినిధి జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుచలన చిత్ర నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారు నటించిన డాకు మహారాజు చిత్రం తేదీ 12.01.2025 విడుదల అయి విజయవంతం ప్రదర్శిస్తునందున ఈ రోజు శ్రీ నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు ఆర్యశంకర్, సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో విజయోత్స కార్యక్రమం నగరంలోని వెంకటేష్ టాకీస్ నందు నర్వహించడం జరిగింది.కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కూడా చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యులుగా హాజరై అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అభిమానులకు అందజేయడమైనదికార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు పేరపోగు రాజు మొదలగు వారితో పాటు నందమూరి బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం..

## పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిలిచిన వాహనాలు!

## ఏపీలోని ఆర్టీసీ బస్టాండ్లలో కూడా రద్దీ

జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
సంక్రాంతి పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగు ప్రయాణమయ్యారు. సంక్రాంతి కోసం ఇళ్లకు వెళ్లడంతో పండుగకు ముందు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే రహదారి కిక్కిరిసిపోయింది. ఇప్పుడు తిరుగు ప్రయాణంలో విజయవాడ - హైదరాబాద్ మార్గంలో వాహనాల రద్దీ పెరుగుతోంది.యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. పంతంగి టోల్ ప్లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణ వైపుకు వాహనాలను అనుమతిస్తున్నారు. ఇక్కడ కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.ఏపీ నుంచి హైదరాబాద్ బయలుదేరడానికి రావడంతో విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు తదితర బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ కూడా పెరుగుతోంది. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు అదనపు బస్సులను నడుపుతోంది.

# సంక్రాంతి పండుగ సందర్భంగా బొ ల్లవరం గ్రామంలో ముగ్గుల పోటీలు

**ప్రజలందరూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి వైపు ఆలోచించాలి.**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్.**





**కర్నూలు ప్రతినిధి జనవరి,15(రిపబ్లిక్ న్యూస్):** కల్లూరు మండలం బోల్లవరం గ్రామంలో ముగ్గుల పోటీలను సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌ స్ దే శాయ్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ హాజరైన సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కృష్ణ అధ్యక్షత వహించారు ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరచి ప్రథమ ద్వితీయ తృతీయ సుకన్య, గిరిజ ,ఉషారాణి పార్వతమ్మ గెలుపొందారు ,వారికి బహుమతులను నాయకుల చేతుల మీదుగా అందజేశారు. గతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హరిదాసులు చెక్కభజన గంగిరెద్దులాట తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేవని కాలక్రమంలో అవి మాయమైనయని,సంక్రాంతి పండుగకు పంటలు పండి రైతు ఇంటి నిండా ధాన్యం ఉండేదని ఇప్పుడు పరిస్థితులు లేవని ఒక సంవత్సరం అతివృష్టి మరొక సంవత్సరం అనావృష్టితో రైతులు కూలీలు అనేక ఇబ్బందులకుగురి అవుతూ వ్యవసాయం అంటేనే భారమైపోయిన పరిస్థితి ఉందని,ప్రభుత్వ పాలకుల, విధానాల వల్ల వ్యవసాయం చేయలేని,పరిస్థితి దాపురించిందని,ఆందోళన వ్యక్తం చేశారు. పండిన పంటలకు గిట్టు బాటు ధర లేక రైతులు,ఆత్మహత్యలకుపాల్పడుతున్నారని వ్యవసాయానికి ప్రభుత్వం నుండి సహకారం అందడం లేదని ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతున్నాపాలక పార్టీల రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల గమనించి వాటిపై ఐకమత్యంగా ఉన్న ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. కేంద్ర లో ఉన్న బిజెపి ప్రభుత్వం పచ్చి మతోన్మాద రాజకీయాలతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతు ప్రమాదకర రాజకీయాలను నడుపుతోంది అని,ప్రజలు ఒక కంట కనిపెట్టాలని,చైతన్యముతో జాగరూకథతో మనువాద విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశము భిన్నత్వంలో ఏకత్వం. అన్ని కులాలు, మతాలు కలగలిపినటువంటి దేశం, గ్రామాలలో అన్ని కులాల మతాలవారు ప్రేమ ఆప్యాతనురాగలు కలిగిన అన్నదమ్ములవలె,జీవనం సాగించే పరిస్థితి ఉందని అలా అన్నదమ్ముల వలే జీవించేటువంటి మధ్య విషం నూరుపోస్తున్నటువంటి పరిస్థితి ఉందని మనుషుల మధ్యన చిచ్చుపెట్టే బీజేపీ రాజకీయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు కోరారు .కల్లూరు మండలంలోహంద్రీనీవా కాలువ,నుండి చెరువులకు నీళ్ల నింపి కాలువలు ఏర్పాటు చేయాలని చేన్న రాయిని తిప్ప రిజర్వాయర్ కు రెగ్యులర్ నీళ్లు నింపి పంట కాలువలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా అనుకూలంగా ప్రభుత్వాలు నడవకపోతే ప్రజలే వాటిని మార్చాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అన్నదాత సుఖీభవ ద్వారా 20వేలరూపాయలు,ఇవ్వాలని మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని ఉచిత బస్సు ప్రయాణం కుటుంబంలో చదువుకుంటున్న పిల్లల అందరికీ ఆర్థిక సహాయం అందిస్తామని అందించడం లేదని ఇది ప్రజల్ని మోసం చేయడం తప్ప మరొకటి కాదని వారు తెలిపారు బహుమతుల ప్రధానం చేసే కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మహేష్ సుదర్శనం శేఖరు రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ వెంకటస్వామి రైతు కూలీ సంఘం నాయకులు బి వెంకట స్వామి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారా లోకేశ్, మనోజ్ భేటీ

## చర్చకు రాని ఆస్తుల వివాదం

**నారావారిపల్లెకు వెళ్లిన మంచు మనోజ్, మౌనిక**

**- లోకేశ్ తో 45 నిమిషాల పాటు గడిపిన మనోజ్**



జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):
మంచు కుటుంబ గొడవ హైదరాబాద్ నుంచి తిరుపతికి షిఫ్ట్ అయింది. ఈ ఉదయం మోహన్ బాబు యూనివర్శిటీలోకి వెళ్లేందుకు యత్నించిన మనోజ్ ను పోలీసులు అడ్డుకున్నారు. అయితే మనోజ్ యూనిర్శిటీలోకి రాకుండా ఇప్పటికే మోహన్ బాబు ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్శిటీలోకి అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడ కొంత ఉద్రిక్తత నెలకొంది. అక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని మనోజ్ బౌన్సర్లు వీడియో తీశారు. ఆ తర్వాత మోహన్ బాబు యూనివర్శిటీ నుంచి నారావారిపల్లెకు మనోజ్ దంపతులు బయల్దేరారు. నారావారిపల్లెలో నారా లోకేశ్ తో భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు వీరిద్దరూ మాట్లాడుకున్నారు. అయితే ఇద్దరూ చాలా సేపు గడిపినప్పటికీ వీరి మధ్య ఆస్తుల వివాదం చర్చకు రానట్టు సమాచారం. ఇది మంచు కుటుంబ వ్యక్తిగత వివాదం అయిన నేపథ్యంలో ఏ వర్గం వైపు లేకుండా నారా కుటుంబం వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, యూనివర్శిటీ వద్ద చంద్రబాబుతో మోహన్ బాబు తీసుకున్న ఫొటోలు, లోకేశ్ తో మంచు విష్ణు తీసుకున్న ఫొటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో నారా కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని అందరికీ తెలిపేందుకు లోకేశ్ ను మనోజ్ కలిసినట్టు తెలుస్తోంది.

## పేదప్రజల సంక్షేమం కోసమే సీయం సహాయ నిధి

### - నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి



**కల్లూరు జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):** పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం కల్లురులోని ఎంపీ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ, చాలామంది నిరుపేదలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోవడం చాల సంతోష కరం అన్నారు. గోస్పాడు మండలం ఒంటెలగల గ్రామం గాండ్ల మనిచందుకు రూ. 800313, రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన మహాబుబ్ బి కి రూ. 41048, కొత్తపల్లి మండలం యం. రఘురాముడు కు రూ. 91572, పగిద్యాల సత్యనారాయణ రెడ్డి కి రూ. 87226, రుద్రవరం టీ. గుర్రప్పకు రూ. రూ. 4,05189, పాములపాడు మండలం చెలిమిళ్ల గ్రామం టీ. వెంకటరామిరెడ్డి కి రూ. 1,43502, కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామం గంధం మహేశ్వరీ కి 1,06874 రూపాయల ను సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేయించి బాధితులకు చెక్కులు అందించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## అవధూత రామిరెడ్డి తాత 32వ ఆరాధన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

### వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి





**కల్లూరు :ప్రతినిధి జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):** ఈ రోజు కల్లూరు 32వ వార్డు అవధూత రామిరెడ్డి తాత మందిరం లో 32వ ఆరాధన మహోత్సవము లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ : 32 మరియు 33వ వార్డు స్థానిక కార్పొరేటర్లు సాన శ్రీనివాసులు గారు,మైతాపు నరసింహులు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు రైతు సంఘం రంగప్ప,భాస్కర్, బిదురు కోటశివుడు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## రైలు కిందపడి వ్యక్తి మృతి



నంద్యాల క్రైం, జనవరి 15, (రిపబ్లిక్ న్యూస్): చలమ, గాజులపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన రైలు పట్టాల ప్రక్కన బుధవారం గుర్తుతెలియని సుమారు 30-40 సంవత్సరాల వయస్సు గల మగ మనిషి ఏదో గుర్తు తెలియని రైలు నుంచి కింద పడడంతో మృతి చెందారు. మృతుడు తెల్లని టీ షర్ట్, నల్లని షార్ట్ ధరించి ఉన్నాడు. మృతుడు చామన ఛాయ రంగు కలిగి, ఎత్తు సుమారు 5.6 అడుగులు మేర ఉన్నట్లు నంద్యాల రైల్వే ఎస్ఐ అబ్దుల్ జలీల్ తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతున్ని గుర్తించిన వారు నంద్యాల రైల్వే ఎస్ఐ 9440627653, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ 949008163 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు.

## ఘాట్ రోడ్డులో కారు పల్టీ..

## ఐదుగురికి గాయాలు



నంద్యాలజనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):: జిల్లాలోని శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో దర్శనార్థం కోసం వెళ్లే ఒక కార్ అదుపు తప్పి పల్టీలు కొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకుబుధవారం రాజమండ్రి జంగారెడ్డిగూడెంకు చెందిన ఐదు మంది భక్తులు శ్రీశైలం వెళుతుండగా కారు అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న చెట్లలోకి వెళ్లి అక్కడ నిలిచిపోయింది.శ్రీశైలం సమీపంలోని ఇష్టకామేశ్వరి ఆలయ ప్రవేశ గెట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కొందరికి తీవ్రగాయాలు కావడంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీశైలంలో కొనసాగుతోన్న బ్రహ్మోత్సవాలు

నంద్యాలజనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):: శ్రీశైలంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కనుమ రోజైన నేడు శ్రీ మల్లికార్జున స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి పుణ్యదంపతుల దర్శనం కోసం క్యూలైన్ల, కంపార్టుమెంట్లలో వేచిఉన్నారు. దీంతో స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతున్నది.భక్తులు భారీగా తరలిరావడంతో అధికారులు ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చన నిలిపివేశారు. అదేవిధంగా రద్దీ దృష్ట్యా భక్తులకు అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మల్లికార్జునుడిని దర్శించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, పాలు, బిస్కెట్లు, మంచినీరు అందిస్తున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు.

## విద్యుత్ షాక్ తో పాడిగేదే మృతి

మహానంది, జనవరి15, (రిపబ్లిక్ న్యూస్): మహానంది మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కు చెందిన పాడిడిగేదే విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు బుధవారం గ్రామస్తులు తెలిపారు. పొలంలో మేత మీసేందుకు వెళ్లిన సమయంలో ప్రమాద వశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. గేదె విలువ దాదాపు 80 వేలు వుంటుందని తెలిపారు. ప్రభుత్వం బాదితున్ని ఆడుకోవాలని కోరారు.

# బాలసాయి బాబా జయంతి వేడుకల్లో

## పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు









కర్నూలు ప్రతినిధి జనవరి 15 (రిపబ్లిక్): మానవ సేవే మాధవ సేవగా భావించిన భగవాన్ శ్రీ బాలసాయి బాబా కులయు మతాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని పాతబస్టాండ్ తుంగభద్ర నది ఒడ్డున ఉన్న బాలసాయి బాబా మందిరంలో నిర్వహించిన బాలసాయి బాబా జయంతి వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జి వెంకటేష్ కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బాలసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా కుట్టు మిషన్లు, కూరగాయల తోపుడు బండ్లు, వికలాంగుల ట్రై సైకిళ్లను వారు పంపిణీ చేశారు..అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవ చేసే వారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.. బాలసాయి బాబా తన ట్రస్ట్ ద్వారా విద్యా సంస్థ లు ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించడం తో పాటు, పేద ప్రజల ఉపాది కి సాహయ సహకారాలు అందించారన్నారు.. ఆయన మరణానంతరం కూడా ట్రస్ట్ సభ్యులు బాబా ఆశయాలు, సేవ కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయి రెడ్డి, బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ మెనేజింగ్ ట్రస్టీ రామారావు, బాబా భక్తులు పాల్గొన్నారు..



## పేదప్రజల సంక్షేమం కోసమే సీయం సహాయ నిధి

### - నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి



నంద్యాల, జనవరి 15, రిపబ్లిక్ న్యూస్ :: పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం కల్లురులోని ఎంపీ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ, చాలామంది నిరుపేదలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోవడం చాల సంతోష కరం అన్నారు. రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన మహాబుబ్ బి కి రూ. 41048 వేలు, కొత్తపల్లి మండలం యం. రఘురాముడు కు రూ. 91572 వేలు, పగిద్యాల సత్యనారాయణ రెడ్డి కి రూ. 8722 వేలు, రుద్రవరం టీ. గుర్రప్పకు రూ. రూ. 4,05189 లక్షలు, పాములపాడు మండలం చెలిమిళ్ల గ్రామం టీ. వెంకటరామిరెడ్డి కి రూ. 1,43502 లక్షలు, గోస్పాడు మండలం ఒంటెలగల గ్రామం గాండ్ల మనిచందు కు రూ. 800313 లక్షలు, కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామం గంధం మహేశ్వరీ కి రూ. 1,06874 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి బాధితులకు చెక్కులు అందించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# విద్య ద్వారానే సమాజాభివృద్ధి

### జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్





**కర్నూలు. ప్రతినిధి జనవరి 15 (రిపబ్లి క్ న్యూస్):** విద్య ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని ఇన్ ఇన్ ఇన్ జూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ శామ్యూల్ పాల్ అన్నారు. జొహరాపురం లోని భవిత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం మరియు సిఐటియు కేవీపీఎస్ 5వ పి ఎస్ ఎన్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. పిఎస్ఎన్ జిల్లా కన్వీనర్ అమర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో ఎస్ శామ్యూల్ పాల్ యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కేసురేష్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నగర నాయకులు ఎం రాజశేఖర్ సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ భవిత స్కూల్ కరస్పాండెంట్ నరేంద్ర లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ సుందరయ్య జీవితంలో కులం మతం పేద ధనికన్న భేదాలు లేవంటూ తన పేరును సైతం మార్చుకున్న వ్యక్తి అని అన్నారు ఈ దేశంలో పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన మొట్టమొదటి వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు సుందరయ్యస్ఫూర్తి కేంద్రంలో కులమత బేధాలు లేకుండా సర్వ మతాల పండుగ సంక్రాంతి అన్నట్లు మహిళలలో చైతన్య నింపుతూ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు కరాటే శిక్షణ నేర్పించడం చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థుల ప్రదర్శన వీక్షించి విద్యార్థులతో మాట్లాడుతూ కేవలం శరీరాన్ని మాత్రమే దృఢంగా చేసుకోవడంతో పాటు విజ్ఞానాన్ని కూడా పెంచుకోవాలన్నారు. అలాగే కరాటే బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమాన్ని వన్టౌన్ సీఐ రామనాయుడు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం జిల్లా కన్వీనర్ డి గౌర్ దేశాయ్ విచ్చేసి ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. అనంతరం కరాటే లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెమొంటోలు సర్టిఫికెట్లనుఅందజేశారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. అలాగే విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో యూనివర్సల్ కరాటే శిక్షణ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు మాస్టర్ సుధాకర్ సిఐటియు నగర నాయకులు రంగస్వామి, ఆటో యూనియన్ నాయకులు మైమూడ్, నాగరాజు కె.వి.పి.ఎస్ నగర్ నాయకులు రమణ ఐద్వానాయకులు క్రమ్‌ణ్ బితదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

### -ఘనంగా గ్రామోత్సవం.

### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

**పాణ్యం. జనవరి,15,రిపబ్లిక్ న్యూస్:** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా, పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధానంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఘనంగా గ్రామోత్సవము నిర్వహించబడినది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యములో ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నారాయణస్వామి, సురేష్ శర్మ, రోహిత్ శర్మ, కృష్ణయ్య స్వామి వారు మూలవిరాట్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల పూజలు, అభిషేకములు, అర్చనలు విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రము హాజరైన అశేష జనము, గ్రామ ప్రజలు, భక్తుల సమక్షంలో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మూల విరాట్ విగ్రహములను ప్రత్యేకంగా అలంకరించి భాజా, భజంత్రీలు, డప్పు, మంగళ వాయిద్యములు, బాణా సంచారం, మహిళల కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలుగు దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరణ చేసిన

## సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు , అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు.

పాములపాడు జనవరి 15 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో దేశ పోరాటం తెలుగు దినపత్రిక-2025 క్యాలెండర్లను సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఉ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు, గ్రామ నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు మాట్లాడుతూ దేశ పోరాటం తెలుగు దినపత్రిక మంచి వార్త కథనాలతో, అందరి అభివృద్ధికి తోడ్పడుతూ చిరుకాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకోవడం చాలా మంచి విషయం అన్నారు. దేశ స్వాతంత్రానికి పూర్వం నుండి నేటి వరకు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో జరిగిన సంఘటనలు మొదలుకొని దేశ, జాతీయ అంతర్జాతీయ వార్తలు అందించడంలో వార్తాపత్రికలది కీలకపాత్ర అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులకు వార్తాపత్రికలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఒక వ్యక్తి గొప్ప వ్యక్తి, మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలంటే వార్తాపత్రికలదే కీలకపాత్ర అన్నారు. ఈరోజు ఈ దినపత్రిక క్యాలెండర్లు మారుమూల ప్రాంతమైన వేంపెంట గ్రామంలో తమ తోటి స్నేహితులతో, నాయకులతో, పత్రికా విలేకరులతో, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు.



ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, సాగునీటి సంఘం డిసి- వైస్ ప్రెసిడెంట్ ఆల్ఫ్రెడ్, ఎంపిటిసి- బోనాల నాగలక్ష్మమ్మ, నాయకులు బోనాల భాస్కర్, పి.నాగేశ్వర్ నాయక్, యు.అలీ భాష, ఎన్. చిన్నస్వామి ఆచారి, సి.వేమారెడ్డి, ఎన్.రత్నాకర్, కే.బాలకృష్ణ ఆచారి, ఎన్.స్వాములు, వై.రాముడు, డి. రమేష్ రెడ్డి, బి.రాజేష్, ఎం. రాధాకృష్ణ, బి.వినయ్, డి.ప్రసన్న, ఎన్.యువరాజ్, జి.మణిరాజ్, ఎన్. మధుసూదన్ గౌడ్, ఎస్.వేమారెడ్డి, బి.నాగరాజు, ఎం.శ్రీనివాసులు, మద్దూరు ప్రసాద్, ఎం.చెన్నయ్య, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు



కలబండి.అంకన్న, దేశ పోరాటం తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్- ఎస్.షర్ఫుద్దీవ్ అలి, పాములపాడు మండల విలేఖరి - ఎం.వెంకట రమేష్, ప్రజాసంఘాల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానందిలో మహానందంగా సంక్రాంతి సంబరాలు

**- ఆకట్టుకున్న హరిదాసు సంకీర్తనలు**

**- గోవులకు కనుమ పూజలు**



మహానంది, జనవరి15, (రిపబ్లిక్ న్యూస్): సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలను మహానంది క్షేత్రంలో మహా ఆనందంగా నిర్వహించారు. మకర సంక్రాంతి సందర్భంగా శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు పీఠార్చనలు, సంక్రమణఅభిషేకం, ఖడ్గమాలార్చన చేసి ఉత్సవర్లకు తిరుమంజన సేవ,పుణ్యాహ జల సంప్రోక్షణ కార్యక్రమాలను ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మ, శాంతారామ్ బట్, ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, పరిచారకులు శరబయ్య,



ధర్మతేజ, మహేష్,జనార్దన్, వేదమంత్రోత్సరణ మధ్య వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించే విధంగా మహానంది క్షేత్రంలో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటా పాటలతో భక్తులకు చక్కటి పండుగ వాతావరణాన్ని ఆలయ ఈఓ

శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేశారు.క్షేత్రంలో ఈ దృశ్యాలను చూసిన భక్తులు, గ్రామస్తులు రానురాను సాంప్రదాయాలు కనుమరుగ అవుతున్న తరుణంలో సంస్కృతి సంప్రదాయాలను తెలిసే విధంగా చక్కటి హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటపాటలతో సాంప్రదాయాలను గుర్తుచేసిన ఆలయ అధికారులకు భక్తులు ధన్యవాదాలు తెలిపారు. సాంప్రదాయాలు కనుమరుగవుతున ప్రస్తుత కాలంలో మహానంది క్షేత్రంలో ఈ సాంప్రదాయాలను ఏర్పాటు చేయడంతో హైదరాబాద్, బెంగుళూరు, పలు నగరాలకు చెందిన భక్తులు తమ చిన్నారులకు చూపించి సెల్ ఫోన్లలో బందించుకున్నారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు, నాగభూషణం, నాగమల్లయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారు

## : వైసీపీ నేతలపై చంద్రబాబు ఫైర్

**నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం**

**వైసీపీ నేతలు బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు**

**సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని వెల్లడి**

**రాష్ట్రంలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని స్పష్టీకరణ**

సీఎం చంద్రబాబు నారావారిపల్లెలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎక్కడైనా, ఎవరితోనైనా చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు. కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. “సోషల్ మీడియాలో ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు. వైసీపీ హయాంలో రూ.9 వేల కోట్ల నిధులను అనవసరంగా విద్యుత్ కోసం కట్టబెట్టారు. ఐదేళ్ల రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు మాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తారా? అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన ప్రతి లెక్క పక్కాగా ఉంది. మేం నిర్దిష్టమైన లక్ష్యంతో





ముందుకెళుతున్నాం” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**సేంద్రియ సాగుకు నేనే శ్రీకారం చుట్టాను**

ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు. ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రకృతి సాగుద్వారా ఆహార ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. టెక్నాలజీ ద్వారా... మనం తినే ఆహార నాణ్యతను తనిఖీ చేసుకునే అవకాశం వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన బాగా పెరిగిందని, ఆహార అలవాట్లు వేగంగా మారిపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం సాగు విధానంలో పెనుమార్పులు వస్తున్నాయని... చిరుధాన్యాలు, పండ్ల సాగు పెరుగుతోందని వివరించారు. చీడపీడల నుంచి పంటలను రక్షించుకునే పద్ధతులు మారాయని తెలిపారు. మామిడి పంట రక్షణకు ఆధునిక విధానాలు వచ్చాయని వెల్లడించారు. డ్రోన్ల ద్వారా చీడపీడలను గుర్తించే సాంకేతికత వచ్చిందని వివరించారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ విధానాన్ని మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఇక, పాల దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటామని, పశువులకు ఎక్కడికక్కడ షెడ్లు నిర్మిస్తామని, పశువుల మేత కోసం గడ్డి పెంచే క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో మోసాలకు తావు లేకుండా టెక్నాలజీ వినియోగిస్తామని అన్నారు.

తిరుపతి జిల్లా మొత్తం పారిశ్రామికీకరణ చేస్తామని, తిరుపతి జిల్లాకు చెందినవారిని పారిశ్రామికవేత్తలుగా తయారుచేస్తామని చెప్పారు. ఇక, విద్యార్థులు నిత్యం ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలని... ఆఫ్ లైన్, ఆన్ లైన్ నాలెడ్జ్ పెంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు.

# డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే



**మహానంది, జనవరి 15, (రిపబ్లిక్ న్యూస్ ):** నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజు సింగ్ ఆదేశాల మేరకు డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు. మండలంలోని అభీపురం, తిమ్మాపురం, గాజులపల్లె, బసాపురం తదితర గ్రామాల ప్రాంతాల్లో



ఏరియల్ సర్వే నిర్వహించామన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా గ్రామాల్లో మరియు పరిసర ప్రాంతాల్లో పేకాట, కోడి పందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం తదితర వాటితో పాటు అసాంఘిక కార్యకలాపాలు నిరోధించడానికి ఏరియల్ సర్వే ద్వారా నిఘా ముమ్మరం చేశామన్నారు. ఒక ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు చేపట్టామని ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# పోటాపోటీగా పారువేట పరుగు పందెం పోటీలు

**- సత్తా చాటిన విజేతలు - విజేతలను అభినందించిన పెద్దలు**



**మహానంది, జనవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామాల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం మేరకు పారువేట పరుగు పందెం పోటీలు ఘనంగా జరిగాయి. యువకులు పోటా పోటీగా పరుగు పందెంలో పాల్గొన్నారు. మహానంది మండల కేంద్రమైన ఎం. తిమ్మాపురం గ్రామంలో



నిర్వహించిన పరుగు పందెం పోటీల్లో సంపతి బాలు గెలుపొందారు. మహానందిలోని పర్యావరణ కేంద్రం వద్ద బుధవారం సాయంత్రం నిర్వహించిన పరుగు పందెం పోటీల్లో కార్తీక్ గెలుపొందారు. విజేతను ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి అభినందించారు. బుక్కాపురం గ్రామంలో బండ్ల అనిల్ కుమార్, బొల్లవరంలో లక్క వెంకటేష్ వరుసగా మూడో ఏడాది హ్యాట్రిక్ విజేతగా నిలిచారు. మసీదుపురంలో మహేంద్ర విన్నర్ గా నిలిచాడు. ఆయా గ్రామాల్లో గెలుపొందిన విజేతలను గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు.

# సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

**- ముగ్గుల విజేతలకు బహుమతుల పంపిణీ**





**మహానంది, జనవరి 15, (రిపబ్లిక్ న్యూస్):** సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి మహోత్సవంలో భాగంగా మహానందిలో కనుమ పండుగ పురస్కరించుకుని మహానందిలోని పర్యావరణ కేంద్రం ఆవరణలో బుధవారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మహానందికి చెందిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు భవనాశి రమణయ్య, భవనాశి ఎల్లయ్య, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున బహుమతులు పంపిణీ చేయగా ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర్ అవధాని, ఏఈఓ మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డిల చేతుల మీదుగా ముగ్గుల విజేతలకు బహుమతులు అందించారు. ఈఓ శ్రీనివాస రెడ్డి బహుమతులు అందించిన ఆర్యవైశ్య సంఘం నాయకులను అభినందించారు.

# మహానంది దేవస్థానం గోశాలలో గోవులకు ప్రత్యేక పూజలు

**గోపూజ సకల దేవతారాధనతో సమానం - వేద పండితులు**





**మహానంది, జనవరి 15, (రిపబ్లిక్ న్యూస్):**మకర సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా మహానంది దేవస్థానం గోశాలలో ఉదయం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకళ్యాణార్థమై గోవులకు ఆవాహనాది ఉపచారములు,శృంగ పూజ,అథాంగ పూజలను వైభవంగా నిర్వహించారు. గోమాతను పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని మహానంది దేవస్థానం వేద పండితులు రవిశంకర్ అవధాని అన్నారు.కనుమ సందర్భంగా ఆలయంలోని గోశాలలో బుదవారం గోపూజ నిర్వహించారు.గోమాత హిందూ ధర్మ ప్రతీక అని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ శశిధర్ రెడ్డి, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

# స్మృతి ఫాస్టెస్ట్ సెంచరీ..

## ఐర్లాండ్‌తో మూడో మ్యాచ్‌లో చెలరేగిన బ్యాటర్లు




**వన్డే క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన భారత మహిళా ప్లేయర్లు**

1. స్మృతి మంధాన- ఐర్లాండ్‌పై- రాజ్‌కోట్(2025)- 70 బంతుల్లో సెంచరీ
2.హర్మన్‌ప్రీత్ కౌర్- సౌతాఫ్రికాపై- బెంగళూరు(2024)- 87 బంతుల్లో సెంచరీ
3. హర్మన్‌ప్రీత్ కౌర్- ఆస్ట్రేలియాపై- డెర్బీ(2017)- 90 బంతుల్లో సెంచరీ
4. జెమీమా రోడ్రిగ్స్- ఐర్లాండ్ పై - రాజ్‌కోట్(2025)- 90 బంతుల్లో సెంచరీ
5. హర్లీన్ డియోల్- వెస్టిండీస్‌పై- వడోదర(2024)- 98 బంతుల్లో సంచరీ

మూడో వన్డేలో టీమ్‌ఇండియా కెప్టెన్ స్మృతి మంధాన అదరగొట్టింది. సూపర్ ఫాస్ట్ సెంచరీతో చెలరేగి ఆడింది. వన్డేల్లో తక్కువ బంతుల్లోనే శతకం బాదిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 70 బంతుల్లో 100 పరుగులు చేసి, అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత మహిళా క్రికెటర్?గా రికార్డుకెక్కింది. ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడో వన్డే సందర్భంగా స్మృతి మంధాన ఈ ఘనతను సాధించింది. అంతేకాకుండా ఇదే మ్యాచ్ లో తన ధనాధన్ ఇన్నింగ్ తో మరిన్ని అరుదైన రికార్డులను కూడా తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో పది సెంచరీలు సాధించిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా, మొత్తంగా నాలుగో ప్లేయర్‌గా ఘనత సాధించింది. వన్డే ఫార్మాట్ లో మిథాలీ రాజ్ తర్వాత.. 5000 బౌండరీలు బాదిన రెండో భారత మహిళా బ్యాటర్‌గా నిలిచింది. మహిళల వన్డే క్రికెట్ లో అత్యధిక సిక్స్ లు(52) బాదిన ప్లేయర్ గానూ హర్మన్ ప్రీత్ కౌర్ తో సమంగా నిలిచింది. ఓవరాల్ గా అత్యధిక సిక్స్ ల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. ఇందులో వెస్టిండీస్ ఆల్ రౌండర్ డియాంద్ర డాటిన్ 89 సిక్స లతో అగ్రస్థానంలో ఉంది.ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఐర్లాండ్ మహిళా క్రికెట్ జట్టు.. ప్రస్తుతం భారత్ లో పర్యటిస్తోంది. ప్రస్తుతం జరుగుతోన్న మూడు వన్డేల సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ దూరమైంది. దీంతో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సారథ్య బాధ్యతలు స్వీకరించింది. ఈ క్రమంలోనే కెప్టెన్‌గానూ, బ్యాటర్‌గానూ స్మృతి అదిరే ప్రదర్శన చూపుతోంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో తొలి రెండు వన్డేలు గెలిచిన టీమిండియా.. సిరీస్‌ను 2–0తో దక్కించుకుంది. ఈ రెండు మ్యాచ్‌లలో స్మృతి మంధాన వరుసగా 41, 73 పరుగులు చేసింది. జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించింది. ఇప్పుడు తాజాగా జరుగుతోన్న మూడో వన్డేలోనూ స్మృతి తన ఫామ్‌ను కొనసాగించింది. 70 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుంది. ఉమెన్ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన తొలి భారత క్రికెటర్ గా నిలిచింది. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 80 బంతులు ఎదుర్కొన్న స్మృతి.. 12 ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 135 పరుగులు చేసింది. ఇక ఐర్లాండ్ బౌలర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ బౌలింగ్‌లో అవా కానింగ్‌కు క్యాచ్ ఇచ్చి స్మృతి ఔట్ అయింది.

### గౌతమ్ గంభీర్, సీనియర్ ఆటగాళ్ల మధ్య

# విభేదాలు తీవ్రతరం

## జట్టు ప్రదర్శనపై బీసీసీఐ సమీక్ష



భారత క్రికెట్ జట్టులో ప్రస్తుతం విభేదాలు నడుస్తున్నాయి. టీమిండియా మాజీ ఆటగాడు, ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ టీమ్ కల్చర్ విషయంలో సీనియర్ ఆటగాళ్లతో ఒకే పేజీలో లేరని సమాచారం. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు ప్రదర్శనపై బీసీసీఐ ఇప్పటికే సమీక్ష నిర్వహించింది. అయితే, గంభీర్, సీనియర్ ఆటగాళ్ల మధ్య జట్టు కల్చర్, పద్ధతుల విషయంలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, కొంతమంది స్టార్ ఆటగాళ్లు హోటళ్ల ఎంపిక, ప్రాక్టీస్ సమయాల విషయంలో ప్రత్యేక డిమాండ్లు చేయడం కోచ్‌కు ఇష్టం లేని విషయం. అటువైపు సీనియర్ ఆటగాళ్లు కోచ్ నుంచి సరైన కమ్యూనికేషన్ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వివాదం కొనసాగుతుండగా, జాతీయ సెలక్షన్ కమిటీ గంభీర్‌కు సెలక్షన్ పై అధిక హస్తం ఉండకూడదని అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. గంభీర్ ధోరణి ప్రముఖ ఆస్ట్రేలియన్ కోచ్ గ్రెగ్ ఛాపెల్‌ను గుర్తు చేస్తోందని మాజీ సెలెక్టర్ ఒకరు వ్యాఖ్యానించారు. గ్రెగ్ ఛాపెల్ భారత జట్టుకు కోచ్‌గా ఉన్నప్పుడు తాను తీసుకున్న కొన్ని నిర్ణయాలు పెద్ద వివాదాలకే దారితీశాయి. మరోవైపు, “గంభీర్ ఒక రవిశాస్త్రిలా మీడియా ఫ్రెండ్లీగా ఉంటే బాగుంటుంది. లేదంటే రాహుల్ ద్రావిడ్, గ్యారీ కిర్స్టెన్ లేదా జాన్ రైట్‌లా కూల్‌గా, దూరంగా ఉండి ఆటగాళ్లకు వేదిక ఇవ్వాలి. కానీ ‘చాపెల్ విధానం’ భారత్‌లో పనిచేయదు” అని ఆ సెలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వివాదంలో మరింత చర్చకు దారితీసిన విషయం గంభీర్ వ్యక్తిగత సహాయకుడు. అతను ఆస్ట్రేలియాలో జట్టును ప్రతిచోటా అనుసరించాడని సమాచారం. “ఆ వ్యక్తి సెలెక్టర్ల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కారులో ఎందుకు కూర్చున్నాడు? వారికి ప్రైవేటుగా చర్చలు జరపడానికి వీలులేకుండా చేశాడు. అతనికి అడిలైడ్‌లో బీసీసీఐ హాస్పిటాలిటీ బాక్స్‌లో స్థానం ఎలా దక్కింది?” అని బీసీసీఐ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, టీమ్ సభ్యులకు ప్రత్యేకంగా కేటాయించిన ఫైవ్ స్టార్ హోటల్ ప్రాంతంలో అతను బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేశాడు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో, ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ పరిస్థితి అసహజంగా ఉందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.




# ఛాంపియన్స్ ట్రోఫీలో సంజూకు నో ఛాన్స్!

ఈ ఏడాదికిగానూ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ టీమ్‌ఇండియా తుది జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం జనవరి 12 కల్లా ప్రకటించాల్సింది. కానీ, టీమ్‌ఇండియా కోరిక మేరకు ఈ వారంతం వరకు టైమ్? ఇచ్చింది. అప్పుడు టీమ్‌ను వెల్లడించినప్పటికీ ఫిబ్రవరి 13 వరకు ఏదైనా మార్పులు ఉంటే చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. అయితే జనవరి 19న బీసీసీఐ సెలక్టర్లందరూ స్క్వాడ్‌ను వెల్లడిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి సంజు శాంసన్‌పైనా పడింది. చివరిసారిగా వన్డేలో (సౌతాఫ్రికాపై) సెంచరీ సాధించి మంచి ఊపుమీద ఉన్నాడు ఈ స్టార్ క్రికెటర్?. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తనను ఫస్ట్? ప్రిఫరెన్స్?గా భావించట్లేదని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. అసలు తనను కనీసం స్క్వాడ్‌లోనైనా తీసుకునే అవకాశం రాకపోవచ్చనేది వారి మాట. ఇదిలా ఉండగా, రెగ్యులర్ వికెట్ కీపర్‌గా యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ జట్టులో ఉండటం ఖాయమే అని అనిపిస్తోంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు రెస్ట్? ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీ కల్లా రెడీగా ఉండేలా చూస్తారని తెలుస్తోంది. గత వన్డే ప్రపంచ కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా నిర్వర్తించాడు. కానీ, ఈసారి మాత్రం తనను స్పెషలిస్ట్ బ్యాటర్‌గానే తీసుకొనే అవకాశం ఉంది. అందుకే పంత్‌కు బ్యాకప్‌గా ఎవరిని ఎంచుకుంటారనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఆ పొజిషన్ కోసం ముగ్గురు రెడీగా ఉన్నారు. వారిలో సంజు శాంసన్‌తో పాటు ధ్రువ్ జురెల్, ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో ఇషాన్ కిషన్ అదరగొట్టేయడంతో బీసీసీఐ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. మరోవైపు సంజు కూడా ఏమాత్రం తక్కువగా ఆడలేదు. అంతర్జాతీయ మ్యాచుల్లోనూ భారీగా పరుగులు సాధించి సిద్ధమని చెప్పకనే చెప్పాడు. అయితే, మేనేజ్‌మెంట్ మాత్రం సంజును కేవలం టీ20 ప్లేయర్‌గానూ చూస్తోందనే వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. గతేడాది పొట్టి ఫార్మాట్‌లో మూడు సెంచరీలు బాదేశాడు. ధ్రువ్ జురెల్ ఇప్పటివరకు వన్డే అరంగేట్రం చేయలేదు. ఐసీసీ టోర్నీకి అతడిని ఎంపిక చేసే అవకాశాలు దాదాపు లేనట్లే. ఇక ఈ ముగ్గురిలో ఇషాన్‌నే పంత్‌కు బ్యాకప్‌గా తీసుకుంటారని క్రీడా పండితుల విశ్లేషణ.




సెర్బియా స్టార్ ప్లేయర్ నొవాక్ జకోవిచ్ మరోసారి అదిరే ప్రదర్శన చేశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. రెండో రౌండ్‌లో పోర్చుగల్ ప్లేయర్ జైమీ ఫరియాపై విజయం సాధించాడు. 6-1, 6-7 (4), 6-3, 6-2 తేడాతో గెలుపొందాడు. కాగా, జకోవిచ్ మూడో రౌండ్‌లో థామస్ మచాక్‌తో తలపడనున్నాడు. నొవాక్ జకోవిచ్ ఈ క్రమంలోనే ‘ఓపెన్ ఎరా’ ప్రొఫెషనల్ టెన్నిస్‌లో ఓ అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకు టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ 429 మ్యాచులు ఆడి.. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పుడా రికార్డును జకోవిచ్ బ్రేక్ చేశాడు. ఫెదరర్ 429 మ్యాచులు ఆడితే.. జకోవిచ్ తాజాగా 430 మ్యాచ్‌లు కంప్లీట్ చేసుకున్నాడు. కాగా, ఇప్పటివరకు జకోవిచ్ 24 గ్రాండ్‌స్లామ్‌లను టైటిల్ ను ముద్దాడు. ఇందులో 10 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ ఉండగా, 3 ఫ్రెంచ్ ఓపెన్, 7 వింబుల్డెన్, 4 యూఎస్ ఓపెన్‌లు కూడా ఉన్నాయి. ఈ సారి ఎలాగైనా మళ్లీ విజయం సాధించి కెరీర్ లో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ ను ఖాతాలో వేసుకోవాలని పట్టుదలతో ఉన్నాడు జకోవిచ్. రెండో రౌండ్ లో గెలవడం సహా ఫెదరర్ అత్యధిక మ్యాచుల రికార్డును బ్రేక్ చేయడంపై సంతోషం వ్యక్తం చేశాడు జకోవిచ్. ”టెన్నిస్ ఆడటాన్ని ప్రేమిస్తాను. పోటీని మరింత ఆస్వాదిస్తాను. ఎప్పుడైనా 100 శాతం అత్యుత్తమ ప్రదర్శన చేయడానికే ప్రయత్నిస్తాను.’ఓపెన్ ఎరా’ ప్రొఫెషనల్ టెన్నిస్ చరిత్రలో అత్యధిక గ్రాండ్‌స్లామ్‌లను సాధించిన ప్లేయర్‌గా ఉండటం నాకు గర్వంగా అనిపిస్తుంది. ఇప్పుడు మరో అద్భుతమైన రికార్డును కూడా సాధించడం ఆనందంగా ఉంది” అని జకోవిచ్ హర్షం వ్యక్తం చేశాడు.

# జకోవిచ్ మరోసారి అదిరే ప్రదర్శన

## పోర్చుగల్ ప్లేయర్ జైమీ ఫరియాపై విజయం

ప్రజా రిపబ్లిక్



# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సీక్వెల్

గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.






## గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం చ%ఖుజమష్టవజఊఅవమ్ఖ% అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికి మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకొచ్చాడు.

## 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

### వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు




టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.




## పొంగల్ స్పెషల్......జైలర్-2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్-2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.

## వెంకటేశ్ యాక్టింగ్ అదిరిపోయింది

### వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై మహేశ్ బాబు స్పందన





వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' హిట్ టాక్ ను సొంతం చేసుకుంది. సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. ఈ సినిమాపై హీరో మహేశ్ బాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు.'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాని బాగా ఎంజాయ్ చేశానని మహేశ్ బాబు తెలిపారు. ఇది అసలైన పండుగ సినిమా అని కితాబిచ్చారు. వెంకటేశ్ యాక్టింగ్ అదిరిపోయిందని చెప్పారు. వరుస విజయాలు అందుకుంటున్న దర్శకుడు అనిల్ రావిపూడిని చూస్తుంటే సంతోషంగా, గర్వంగా ఉందని అన్నారు. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరిల నటన సూపర్బ్ అని చెప్పారు. బుల్లిరాజు పాత్రలో కనిపించిన బాలుడి నటన అద్భుతంగా ఉందని అన్నారు. చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు.

## అనసూయ సంక్రాంతి లుక్స్.. చీరలో ఇలా క్యూట్ క్యూట్ గా..

అనసూయ భరద్వాజ తెలుగులో అత్యంత క్రేజ్ అందుకున్న యాంకర్ లలో ఒకరు. అలాగే నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. తన అద్భుతమైన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో కేవలం యాంకరింగ్‌లోనే కాకుండా, సినిమాల్లో కూడా ఆమె సత్తా చాటింది. అనసూయ నటించిన 'రంగస్థలం'లోని రంగమ్మత్త పాత్ర ఆమెకు బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలంలో ఆమె వివిధ పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను మెప్పించింది. వ ఇటీవల అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న పతంగుల ఫోటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చీర కట్టులో సంప్రదాయ శైలిని ప్రదర్శిస్తూ, పతంగుల్ని చేతబట్టి ఆమె ఇచ్చిన హావభావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఫోటోల్లో అనసూయ చీర కట్టుకు జతగా స్టైలిష్ లుక్స్, అందమైన మేకప్‌తో మరింత మెరిసిపోయింది. సొగసైన బ్లౌజ్ డిజైన్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేసింది. చీరతో బ్యూటీఫుల్ ఏంజెల్ లా కనిపిస్తూ, ఆమె సంక్రాంతి మూడ్‌ను ఫోటోల ద్వారా పూర్తి వివరంగా తెలియజేసింది. అనసూయ ఫోటోషూట్‌కి నెటిజన్ల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. పతంగుల నేపథ్యంలో ఆమె ఇచ్చిన పొజ్‌లు, తన చిరునవ్వుతో అందాన్ని మరింత మెరుగు పరుస్తున్నాయి. చీరకట్టులో నేటివిటీ టచ్ చూపిస్తూ, హాయిగా కనిపిస్తున్న అనసూయ కొత్త తరహా ఫోటోషూట్‌కు సంబంధించిన ఫోటోలు కాస్త వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం అనసూయ సినిమాల ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉంది. ఆమె నటిస్తున్న ప్రధాన ప్రాజెక్ట్‌లలో 'ఫ్లాష్' ఒకటి. ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా మరికొన్ని వెబ్ సిరీస్‌లు, షోస్‌కి కూడా అనసూయ తన ఆమోదాన్ని తెలిపినట్లు సమాచారం. వెండితెరపై ఆమె మరింత విభిన్న పాత్రల్లో కనిపించేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com